నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12

## అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌కు

# సబ్బండ వర్గాల మద్దతు



యాదగిరిగుట్ట మండలం మైలారిగడ్డ తండాలో గిరిజన మహిళలతో సంప్రదాయ నృత్యం చేస్తున్న బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

**సీఎం కేసీఆర్ పాలనపై పూర్తి విశ్వాసం**

**బస్వాపూర్ బాధితులకు అండగా నిలిచాం**

**యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తాం**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**

2లో..

తొమ్మిదిన్నరేండ్ల నుంచి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పాలన సాగుతున్నదని, మరింత ప్రగతి సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని ప్రజలు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవన్నారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, మరోసారి గెలిపిస్తే స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.

*– యాదగిరిగుట్ట, నవంబర్15*



భువనగిరి మండలం పచ్చర్లబోడుతండాలో ప్రచారంలో పాల్గొన్న తండావాసులు, బీఆర్‌ఎస్ శ్రేణుల జోష్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# బీఆర్‌ఎస్ పాలనలోనే ప్రతి గడపకూ సంక్షేమం

- అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి
- మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్ రాకుండా చేయాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..

సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రాష్ట్ర ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందని బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు అండగా ఉన్నారని, విపక్షాలు చెప్పే మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలిపారు. పైళ్ల శేఖర్ రెడ్డికి పలు గ్రామాల ప్రజలు నీరాజనాలు పలికారు.

*– భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 15*

## ఎన్నికల బరిలో

# 276 మంది

**ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ**

**ఉమ్మడి జిల్లాలో 79 మంది విత్‌డ్రా**

**పోటీలో అత్యధికంగా మునుగోడులో 39 మంది**

**అతి తక్కువగా దేవరకొండలో 13 మంది**

10లో..

**ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకు ఛాన్స్**

**అంతకు మించిన చోట్ల అదనపు ఈవీఎంల వినియోగం**

**ఇక మరింత హోరెత్తనున్న ప్రచారం**

**సూర్యాపేటలో పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణ రచ్చరచ్చ**

అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితా వెల్లడైంది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో స్క్రూటినీ అనంతరం మిగిలిన 355 మంది అభ్యర్థుల్లో మొత్తం 79 మంది తాము పోటీ నుంచి తప్పుకొంటున్నామంటూ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో మొత్తం 276 మంది తుది పోరుకు సిద్ధమయ్యారు. తుది జాబితా ప్రకారం మునుగోడులో అత్యధికంగా 39 మంది, అతి తక్కువగా దేవరకొండలో 13 మంది పోటీలో ఉన్నారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే ఒకటి కంటే ఎక్కువ ఈవీఎంలను వినియోగించాల్సి ఉంటుంది. ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకే అవకాశం ఉన్న నేపథ్యంలో కొన్నిచోట్ల అదనపు ఈవీఎంలు తప్పవు. ఇక సూర్యాపేటలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణ తీవ్ర గందరగోళానికి దారితీసింది. వాగ్వివాదం, తోపులాటలు చోటుచేసుకున్నాయి. నేటి నుంచి ప్రచారం మరింత హోరెత్తనున్నది. ప్రచారానికి మరో 12 రోజులు మాత్రమే మిగిలి ఉంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)/భువనగిరి అర్బన్/ఆలేరు*

‘కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న బస్వాపూర్ రిజర్వాయర్ పనులు 98శాతం పూర్తయ్యాయి. మళ్లీ అధికారంలోకి రాగానే నేనే స్వయంగా వచ్చి ప్రారంభిస్తాను. త్వరలోనే సాగు నీరు అందిస్తాం. తద్వారా లక్షల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి’

*–గత నెల భువనగిరిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ చెప్పిన మాటలివి*

**చివరి ఎకరా వరకు నీరందించి కరువును తరిమికొట్టేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా రైతుల కష్టాలు తీర్చేందుకు కాళేశ్వరం జలాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 98శాతం పనులు పూర్తయ్యాయి. దీని ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,65,500 ఎకరాలు సస్యశ్యామలం కానున్నాయి. ప్రాజెక్టు నిర్వాసితులకు సైతం పరిహారం చెల్లింపులు తుది దశకు చేరుకున్నాయి. వీలైనంత త్వరగా సాగు నీరందించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి. నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం పర్యాటకంగా పరిఢవిల్లనున్నది.**

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)*

# జలప్రదాయిని నృసింహసాగర్

**సస్యశ్యామలం కానున్న యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలు**

**బస్వాపూర్‌తో 1,65,500 ఎకరాలకు కాళేశ్వరం జలాలు**

**11.39టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మాణం**

**98శాతం రిజర్వాయర్ పనులు పూర్తి**

**తుది దశకు నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు**

**పర్యాటక ప్రాంతంగా విలసిల్లనున్న నృసింహ సాగర్**

**త్వరలోనే సాగు నీరందించేందుకు ప్రణాళికలు**

11



బస్వాపూర్ రిజర్వాయర్